వైద్య కళాశాల పనులపై రోజువారీ నివేదికకు ఆదేశం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పిడుగురాళ్లలో జరుగుతున్న వైద్య కళాశాలకు సంబంధించిన పనులపై రోజువారీ నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. వైద్య కళాశాల పనులపై కలెక్టరేట్లో బుధవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బోధనాసుపత్రిలో ఓపీ వైద్య సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైద్య కళాశాల, అనుబంధంగా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. ప్రతి బ్లాక్ నిర్మాణం ఏ దశలో ఉంది పూర్తయితే ఎన్ని చదరపు అడుగుల నిర్మాణం జరిగింది తదితర వివరాలు ప్రతి రోజూ చెప్పాలన్నారు. ఈ సందర్భంగా మేఘా ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కళాశాలలో పరిపాలక బ్లాక్, లెక్చర్స్ గ్యాలరీలు, ల్యాబొరేటరీలు ఇలా మూడు విభాగాలుగా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రసూన, ఎన్టీఆర్ వైద్యసేవ సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్, బోధన ఆసుపత్రి ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, సూపరింటెండెంట్ గౌరి అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

పనుల పురోగతి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

50 Years
Golden Jubilee Celebrations
Wedding Anniversary

శ్రీమతి & శ్రీ
తేలప్రోలు వీరయ్య - రత్నకుమారి గార్లు

నేడు 50వ వివాహ వార్షికోత్సవం
జరుపుకుంటున్న ఆదర్శ దంపతులు
శ్రీమతి & శ్రీ
తేలప్రోలు వీరయ్య - రత్నకుమారి గార్లకు
వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మీరు మరెన్నో వివాహ వార్షికోత్సవాలు ఘనంగా
జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...

రాఘవేంద్ర కన్‌స్ట్రక్షన్స్
శ్రీ వెంకటసాయి రాఘవేంద్ర కోల్డ్ స్టోరేజ్ ప్రై॥ లి॥
Lalpuram, National Highway,
Guntur- 522017.
GSR కోల్డ్ స్టోరేజ్ ప్రై॥ లి॥
స్టాఫ్ మరియు సిబ్బంది
Door No. 9-29/A,Guntur,
Chilakaluripeta Y Junction, Lalpuram (V),
Guntur Rural (M) Guntur-522017

గిరిజన ఆవాసాల్లో మౌలిక వసతులు కల్పించాలి

నరసరావుపేట అర్బన్: గిరిజన ఆవాసాల్లో మౌలిక వసతుల కల్పనకు పీఎం జన్‌మన్, పీఎం జుగా పథకాల కింద మంజూరైన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. ఆయా పథకాల అమలు తీరుపై ఆమె తన క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పీఎం జన్‌మన్ పథకం కింద చెంచులు నివసించే ప్రాంతాల్లో పక్కా ఇళ్లు, కుళాయిలు, వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు, గృహాల విద్యుదీకరణ, సెల్ టవర్ల నిర్మాణానికి రూ. 41.38 కోట్లు నిధులు మంజూరు కాగా ఇప్పటి వరకు రూ.17.56 కోట్లు విలువైన పనులు పూర్తి చేశారని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు ఉన్న చోట్ల పీఎం సూర్యఘర్ పథకం కింద సౌరఫలకలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భూములు కేటాయించిన చోట్ల సెల్ టవర్ల నిర్మాణం ప్రారంభించాలన్నారు. పీఎం జుగా పథకం రూ.18 కోట్ల విలువైన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు పీవో వెంకట శివప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదులకు సమాధానం ఇవ్వడం కంటే పరిష్కారం చూపేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం పీజీఆర్ఎస్‌పై వీక్షణ సమావేశం నిర్వహించారు. ఫిర్యాదులు తమ శాఖ పరిధిలోనివి కాకుంటే సంబంధిత శాఖకు ఆన్‌లైన్‌లో పంపే సదుపాయం ఉందన్నారు. తమ శాఖకు సంబంధించినది కాదని వదిలేయొద్దని అధికారులకు సూచించారు.

వసతి గృహానికి సమకూరిన మరుగుదొడ్లు

నూజెండ్ల, న్యూస్‌టుడే: నూజెండ్లలో బీసీ బాలుర వసతి గృహానికి మరుగుదొడ్లు సమకూరాయి. దీంతో ఏళ్ల తరబడి విద్యార్థుల సమస్య పరిష్కారమైంది. వసతిగృహంలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు రాయడంతో స్పందించిన ప్రభుత్వం స్వచ్ఛభారత్ ద్వారా రూ.35 లక్షలు నిధులు విడుదల చేసింది. వీటితో పది చొప్పున మరుగుదొడ్లు, స్నానగదుల నిర్మాణం పూర్తి చేశారు. దీంతో విద్యార్థులు ఆరుబయటకు వెళ్లాల్సిన సమస్య తప్పింది. ఆధునిక వసతులతో నిర్మాణాలు ఉండటంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంగులకు అనువుగా మరుగుదొడ్ల నిర్మాణాలు చేయడంతో వారి మోములో ఆనందం వ్యక్తమైంది.

నీరు రంగు మారకుండా చర్యలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీరు రంగు మారి సరఫరా కావడంతో ప్రజలు ఆందోళన చెందారు. ఈ విషయమై 'రంగు మారి.. కలవరం పెంచి' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శాంతినగర్, నకరికల్లు వద్ద చెరువుల్లోని నీటిలో కాపర్ సల్ఫేట్ కలిపామని, ఇకపై కుళాయిలకు సరఫరా అయ్యే నీరు రంగు మారదని స్వచ్ఛంగానే ఉంటుందని ఇన్‌ఛార్జి కమిషనర్ రఫీ తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఇసుక నేల.. సాగు భళా

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: బాపట్ల మండలంలోని పలు గ్రామాల రైతులు ఆకు కూరల సాగుతో జీవనోపాధి పొందుతున్నారు. ఏడాది పొడవున గోంగూర, తోటకూర, చుక్కకూర, పెరుగు తోటకూర సాగు చేస్తున్నారు. దరివాదకొత్తపాలెం, పోతురాజుకొత్తపాలెం, ఆసోదివారిపాలెం, మరుప్రోలువారిపాలెం, పాండురంగాపురం, బేతపూడి, వెదుళ్లపల్లి, స్టూవర్టుపురం, సుబ్బారెడ్డిపాలెం, ఐసీవిరెడ్డిపాలెం, అడవి, కొత్తవాడరేవు గ్రామాల్లో ఎక్కువగా ఆకుకూరలు పండిస్తున్నారు. వీటిని స్థానికంగానే కాకుండా ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. విజయవాడ, ఒంగోలు, గుంటూరు, ఖమ్మం, వరంగల్లు, హైదరాబాద్ మార్కెట్లకు తరలిస్తున్నారు. ఇసుక నేలలో పండిన ఆకుకూరలు రుచిగా ఉండటంతో డిమాండ్ ఉంది. కొందరు ఉద్యాన తోటల్లో అంతర పంటగా సాగు చేస్తున్నారు.

తోటకూర కట్టలు కడుతున్న రైతులు

ఏడాదంతా రాబడి

ఎన్నో ఏళ్ల నుంచి ఆకుకూరలు సాగు చేస్తున్నా. ఎకరం పొలంలో గోంగూర వేయగా లాభం వచ్చింది. తక్కువ ఖర్చుతో నెల రోజుల్లో చేతికి పంట వస్తుంది. అన్ని రోజులు ఇక్కడే పని ఉంటుంది. రోజువారీ జీవనానికి సొమ్ము సమకూరుతోంది. **– రఘు, మరుప్రోలువారిపాలెం**

30 సెంట్లలో సాగు

నాకున్న 30 సెంట్లలో గోంగూర, తోటకూర, పెరుగుతోటకూర సాగు చేశా. ఒకసారి నష్టం వచ్చినా.. మరోసారి లాభం వస్తుంది. ఏడాది పొడవునా ఆకుకూరలు ఉంటాయి. కుటుంబ పోషణకు ఇబ్బంది లేకుండా జీవనం సాగుతోంది. **– సుబ్బారెడ్డి, ఐసీవిరెడ్డిపాలెం**

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వేసవిలో రైతులు మెలకువలు పాటిస్తే పశుపోషణలో మంచి ఫలితాలు కనిపిస్తాయని వినుకొండ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు ఎస్.శ్రీరాములు సూచించారు. పలువురు రైతులు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబులిచ్చారు.

? లేగదూడలు పుట్టిన వెంటనే ఏయే పద్ధతులు పాటించాలి? **– వెంకటేశ్వర్లు, ఉమ్మడివరం**

✔ నోరు, ముక్కు నుంచి వచ్చే జిగురును తొలగించాలి. గంటలోపు జున్నుపాలు తాగిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ధనుర్వాతం రాకుండా టీటీ వేయించాలి. దూడ శరీరానికి రెండు అంగుళాల దూరంలో బొడ్డును నూలుదారంతో కట్టి కత్తిరించి అయోడిన్ పూయాలి. ఏమైనా సమస్య ఉంటే సమీపంలోని పశువైద్యులను సంప్రదించాలి.

? వేసవిలో పశువుల పోషణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? **– కోటేశ్వర రావు, పెదకంచర్ల**

✔ వేసవిలో పచ్చిమేత కొరత కారణంగా పాల దిగుబడి తగ్గే అవకాశం ఉంది. ఆ సమస్యను అధిగమించేందుకు దాణాలో మినరల్ మిక్చర్ కలిపి ఇవ్వాలి. గేదెను బట్టి రోజుకు 30 నుంచి 50 లీటర్ల నీరు, 30 నుంచి 35 కిలోల పచ్చిమేత, 7 నుంచి 10 కిలోల ఎండుగడ్డి అందిస్తే పాల దిగుబడి తగ్గకుండా చూసుకోవచ్చు. నేపియర్, అజోల్లా పెంచి మేతగా వినియోగించవచ్చు. గాలి, వెలుతురు బాగున్న చోట పశువులను కట్టేయడంతో పాటు దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

శ్రీరాములు, ఏడీఏ

నిమ్మలో గజ్జి తెగులు.. నివారణ చర్యలు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: నిమ్మకు గజ్జి, మచ్చ తెగులు ఆశిస్తోందని, సకాలంలో సస్యరక్షణ చర్యలు తీసుకోకపోతే దిగుబడి దెబ్బతింటుందని పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. లేత ఆకులు, చిన్న, పెద్ద కొమ్మలు, కాయలు, ముళ్లు, కాండంపై మచ్చలు సోకి నష్టం కలిగిస్తాయి. తెగులు సోకిన చెట్లపై ఎండు పుల్ల ఎక్కువగా కనిపిస్తుంది. ఆకులపై పసుపు పచ్చని మచ్చలు ఏర్పడి క్రమంగా పెద్దవై, ఉబ్బెత్తుగా, గరుకుగా మారి గోధుమ రంగులోకి వస్తాయి.

గజ్జి మచ్చలు ఉన్న మొలకలు నాటుకుంటే తోట కాపునకు వచ్చే సమయానికి పెద్దవై పుండ్లుగా మారి బెరడుపై పగుళ్లు ఏర్పడి చెట్లు నిలువునా ఎండిపోతాయి. తెగుళ్ల నివారణకు స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము, కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపి 20 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని ఆయన సూచించారు.

మామిడి తోటల పునరుద్ధరణ

వీపనగండ్లలో పునరుద్ధరించిన తోటలో క్లస్టర్ ఉద్యాన అధికారి కృష్ణయ్య, రైతు బాబురెడ్డి

పెబ్బేరు, న్యూస్‌టుడే: నాలుగేళ్ల నుంచి మామిడి దిగుబడి రాక రైతులు భారీగా నష్టపోతున్నారు. వాటిని భరించలేక తోటల్ని పూర్తిగా తొలగిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లాలో వందల ఎకరాల్లో నరికేస్తున్నారు. చెట్లకు మొదళ్ల వద్ద భూమి నుంచి మూడు నుంచి అయిదడుగుల ఎత్తు వరకు భారీగా కత్తిరింపు చేసి కొత్తగా కొమ్మలు వచ్చే విధంగా పునరుద్ధరణ చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ ప్రక్రియకు సంబంధించి యాంత్రీకరణ ఖర్చును సైతం భరిస్తోంది.

ప్రయోజనాలు ఇలా..: ● కొత్తగా తోటలు నాటితే పంట (కాపు) వచ్చే వరకు అయిదేళ్ల సమయం పడుతుంది. పునరుద్ధరణ చేస్తే రెండేళ్లలోనే మంచి దిగుబడి పొందొచ్చు. కాయల పరిమాణం, నాణ్యత మెరుగుపడుతుంది. తోటలో గాలి, వెలుతురు ప్రవేశించి చెట్లు ఆరోగ్యకరంగా వృద్ధి చెందుతాయి.

● కొమ్మల్ని భారీగా కత్తిరించేందుకు అవసరమయ్యే యాంత్రీకరణకు పెట్రోల్ ఆపరేటెడ్ యంత్రం, చేతి రంపం, కత్తెర్లు తెచ్చుకోవడానికి ఎకరానికి రూ.9,600 చొప్పున ఒక్కో రైతుకు అయిదెకరాల వరకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఇస్తోంది. జూన్ నెల నుంచి ఆగస్టు వరకు కత్తిరించాలి. ఈ చోట బోర్డోపేస్ట్ లేదా కాపర్ ఆధారిత మందు పూయాలి. కొత్తగా కొమ్మలు వచ్చిన తర్వాత చెట్టుకు 8 నుంచి 10 కొమ్మలను మాత్రమే ఉంచాలి. ఆసక్తి ఉన్న రైతులు కొమ్మలకు మేలు రకాల మామిడి అంట్లు కట్టుకోవచ్చు.

● బిందు పరికరాలతో తగినంత నీరు అందించి, రైతులు శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలి. సేంద్రియ ఎరువులు, వర్మీ కంపోస్టును సమృద్ధిగా వేయడంతో పాటు సూక్ష్మ పోషకాలైన జింక్, బోరాన్ అందించాలి. రెండేళ్ల పాటు ఆ పొలంలో అంతర పంటగా అపరాలు, కూరగాయలు సాగు చేసుకోవచ్చు.

గొర్రెలు, మేకల్లో సంరక్షణ చర్యలు

తెనాలి, న్యూస్‌టుడే: గొర్రెలు, మేకల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను తెనాలి పశువైద్యశాల సహాయ సంచాలకులు బొంతు నాగిరెడ్డి తెలిపారు. గొర్రెలు, మేకల్లో తగిన బరువు ఉండి ఏడాది వయసు వచ్చినవి ఎదకు వస్తాయి. ఇది 24 గంటల నుంచి 36 గంటల వరకు ఉంటుంది. సహజంగా జూన్ నుంచి సెప్టెంబరు, అక్టోబరు నుంచి జనవరి మధ్య ఎదకు వస్తుంటాయి. 20 నుంచి 30 గొర్రెలకు మందలో ఒక పొట్టేలు ఉండాలి. 5 నెలలకోసారి గొర్రెలు చూలు కట్టి ఈనుతుంటాయి. సరిగా మాయ వేయని గర్భసంచి శుభ్రం కాని గొర్రెలతో సంపర్కం చేసిన పొట్టేలు వ్యాధుల బారి పడుతుంది. దీనిని 2 నుంచి 3 సంవత్సరాల తర్వాత మంద నుంచి మార్చేయాలి. మురికి నీరు తాగిన వాటిలో బ్యాక్టీరియా చేరి డయేరియా వంటి రోగాలు వచ్చి నీరస పడి ఒక్కసారి చనిపోతుంటాయి. వేసవిలో వీటిని ఉదయం 11 లోపు, సాయంత్రం 5 తరవాత మేతకు విడిచి పెట్టాలి.

ప్రకృతి వ్యవసాయంతో కరవు దూరం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు తెలిపారు. పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో బుధవారం వివిధ మండలాల ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు, డిస్ట్రిక్ట్ మోడల్ మేకింగ్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విత్తన గుళికల పద్ధతిని అనుసరించడం ద్వారా కరవు ప్రభావాన్ని తగ్గించవచ్చునన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఎఫ్ఏ మల్లేశ్వరి, సైదయ్య, అప్పలరాజు, సౌజన్య, నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

వృథా పత్తి బేళ్ల లారీలో మంటలు

రూ.4.5 లక్షలు నష్టం

గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం గణపవరం వద్ద ప్రధాన రహదారిపై వృథా పత్తి బేళ్లతో వెళ్తున్న లారీలో బుధవారం మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక అధికారులు తెలిపిన మేరకు వివరాలు.. యడ్లపాడు మండలం తిమ్మాపురం పరిధిలో పత్తి మిల్లు నుంచి వృథా పత్తి బేళ్లను లారీలో నింపి తమిళనాడుకు తరలిస్తున్నారు. లారీ గణపవరం వద్దకు రాగానే మంటలు చెలరేగినట్లు గుర్తించిన డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపివేశాడు. వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేశాడు. సమాచారం అందుకున్న చిలకలూరిపేట అగ్నిమాపక ఇన్‌ఛార్జి అధికారి గౌస్ సిబ్బంది గోపీకృష్ణ, భాస్కర్ బాబు, కేఎస్ఆర్ కృష్ణతో కలిసి హుటాహుటిన అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. లారీలో నుంచి వృథా పత్తి బేళ్లను తీసి ఖాళీ ప్రదేశంలో పడవేశారు. సుమారు రూ.4.5లక్షలు నష్టం జరిగినట్లు గుర్తించారు.

లారీలో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

అన్ని ప్రశ్నలకూ 'ఎ' ఆప్షనే సమాధానం!

ఈపూరు: జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో ఎస్ఏ-2 పరీక్షలు జరుగుతున్నాయి. ఎనిమిదో తరగతి విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ఆంగ్ల పరీక్షలో ఓ విశేషం చోటుచేసుకుంది. ప్రశ్నపత్రంలో మొదటి 20 బహుళైచ్ఛిక ప్రశ్నలకూ 'ఎ' ఆప్షన్ సమాధానం కావడం గమనార్హం. ఈ విషయమై ఎంఈవో రామతులసిని సంప్రదించగా ప్రశ్నపత్రం డీసీఈబీ నుంచి వస్తుందని, అన్ని ప్రశ్నలకూ ఒకే ఆప్షన్ సమాధానం కావడం యాదృచ్ఛికమన్నారు.

ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలి

రొంపిచర్ల: మద్యం దుకాణాల లైసెన్స్‌దారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. వి.రెడ్డిపాలెం, ఆరేపల్లి, ఆరేపల్లి ముప్పాళ్లలో మద్యం దుకాణాలను సిబ్బందితో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మద్యం నిల్వలను టీపీ (రవాణా అనుమతి పత్రాలు)లతో సరిపోల్చుకున్నారు. మద్యం కొనుగోలుదారులతో మాట్లాడి ధరలను నిర్ధారించుకున్నారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలు తనిఖీ చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి మద్యం దుకాణం ముందు ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, సమయపాలన పాటించాలన్నారు. చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో ఒక రూ.ల్లో)

నెక్‌కావ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, రిటైల్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లైవ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 280.

ఆర్.ఓ.సి.నెం. 966559/2026/A2-II

బహిరంగ వేలము నోటీసు

ది.8-04-2026

గుంటూరు నగరపాలకసంస్థకు చెందిన మార్కెట్లు, మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్లు, క్యాంటీన్ మరియు గాంధీ పార్కు లో గల ప్లే ఏరియా వాటికి లీజు నిర్వర్తించుకొనుటకు బహిరంగ వేలం ది. 16-04-2026 న ఉదయం గం॥ 11.00 ల నుండి 11.30 ల వరకు నగర పాలక సంస్థ 2వ అంతస్తు మీటింగ్ హాల్ బహిరంగ వేలం నిర్వహించబడును

వరస సంఖ్య	ఐటంములు	ధరావత్తు	సాల్వెన్సీ / సెక్యూరిటీ డిపాజిట్టు (రూ.)	కౌలు కాలము
1	ఆర్.టి.సి బస్ స్టాండు ఎదురుగా గల డా॥ కొల్లి శారద హోల్ కూరగాయల మార్కెట్టులో రుసుము వసూలు చేసుకొనే హక్కు	రూ. 5,00,000/-	రూ.10,00,000/-	21-04-2026 నుండి 31-03-2027 వరకు
2	పాత ఆసుపత్రి వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	రూ. 10,000/-	రూ. 20,000/-	21-04-2026 నుండి 31-03-2027 వరకు
3	గాంధీపార్కు నందు గల క్యాంటీన్ నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	రూ. 50,000/-	రూ. 1,00,000/-	21-04-2026 నుండి 31-03-2027 వరకు
4	గాంధీ పార్కు నందు లోపల మెయిన్ గేటుకు కుడి వైపునపార్కింగ్ నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు . (కార్లు, ద్విచక్రవాహనములు, మొదలగునవి)	రూ. 50,000/-	రూ. 1,00,000/-	21-04-2026 నుండి 31-03-2027 వరకు
5	గాంధీ పార్కు లోపల గల పిల్లల టాయ్స్ రూమ్ / ప్లే ఏరియా నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు. (ఉన్నది ఉన్నట్లుగా)	రూ. 1,00,000/-	రూ. 2,00,000/-	21-04-2026 నుండి 31-03-2027 వరకు

ఇతర వివరముల కొరకు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగము నందు కార్యాలయపు పనివేళల యందు ఏ2-2 గుమస్తా గారిని సంప్రదించవలెను.

కమిషనరు
నగర పాలక సంస్థ, గుంటూరు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

నరసరావుపేట బ్రాంచ్
డి.నెం.9-9-25, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా- 522601.
ఫోన్ : 08647-220576, Mail: narasa@bankofbaroda.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన

అనుబంధం-4-ఎ (రూల్స్ 8(6) & 9(1) చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క సదరు మొత్తము వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" "ఎలైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించుటకు వీలులేని" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు/ తనఖాపెంచబడిన ఆస్తులు/ బకాయి మొత్తం / రిజర్వు ధర/ ఈ-వేలం తేది మరియు సమయం మరియు ధరావత్తు, బిడ్ పెంపుదల మొ॥ వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు)/ సహ ఋణగ్రహీతలు/ హామీదారు(లు) /తనఖాదారు(లు) యొక్క చట్టబద్ధమైన వారసుల పేరు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు తెలిసిన ఋణభారములు ఏమైన ఉంటే	బకాయి మొత్తం	ఈ-వేలం తేది & సమయం	రిజర్వు ధర ధరావత్తు బిడ్ పెంపుదల	స్వాధీనత యొక్కస్థితి	ఆస్తి తనిఖీ తేది & సమయం
ఋణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసులు : 1) శ్రీమతి రామిశెట్టి వెంకట లక్ష్మి (చట్టబద్ధమైన వారసురాలు), భర్త : లేటు శ్రీ రామిశెట్టి బొల్లయ్య, డి.నెం.13-1-1/ఎ, ఫ్లాట్ నెం.502 లేదా యఫ్2, 4వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, 60 అడుగుల రోడ్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా, 2) కుమారి రామిశెట్టి వి.యస్.యల్.ఇ.హెచ్.ఆర్. తేజస్వి(చట్టబద్ధమైన వారసురాలు), తండ్రి : లేటు శ్రీ రామిశెట్టి బొల్లయ్య, డి.నెం.13-1-1/ఎ, ఫ్లాట్ నెం.502 లేదా యఫ్2, 4వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, 60 అడుగుల రోడ్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా, 3) కుమారి రామిశెట్టి భవాని (చట్టబద్ధమైన వారసురాలు), తండ్రి : లేటు శ్రీ రామిశెట్టి బొల్లయ్య, డి.నెం.13-1-1/ఎ, ఫ్లాట్ నెం.502 లేదా యఫ్2, 4వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, 60 అడుగుల రోడ్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా. సహ ఋణగ్రహీత : శ్రీమతి రామిశెట్టి వెంకట లక్ష్మి, భర్త : లేటు శ్రీ రామిశెట్టి బొల్లయ్య, డి.నెం.13-1-1/ఎ, ఫ్లాట్ నెం.502 లేదా యఫ్2, 4వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, 60 అడుగుల రోడ్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా.	గుంటూరు జిల్లా (ప్రస్తుతం పల్నాడు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మునిసిపల్ ఏరియాకు సంబంధించిన యావదాస్తి. షెడ్యూలు-ఎ : ప్రకాష్ నగర్, 60 అడుగుల రోడ్, పాత డోరు నెం.12-13-160, ప్రస్తుతం డోరు నెం.13-1-1/ఎ, మునిసిపల్ పాత వార్డు నెం.3, కొత్త వార్డు నెం.10, ప్రస్తుతం వార్డు నెం.4, పాత సర్వే నెం.315/ఎ లోని ఎ.9.80 సెంట్ల విస్తీర్ణము, పాత అసెస్‌మెంట్ నెం.488, కొత్త అసెస్‌మెంట్ నెం.1024022078, టి.యస్.నెం.1553/6, బ్లాక్ నెం.2/26 లోని 298.66 చ॥గజాలు లేదా 249.67 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : మునిపాల ఆదిలక్ష్మి యొక్క ఆస్తి -84'-00" అ॥, దక్షిణం : చందలూరి నాగయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి -32'-00", పడమర : కొండవీటి ఏకాంబరం మరియు చీమల లక్ష్మమ్మ యొక్క ఆస్తి - 84'-00" అ॥, ఉత్తరం : 20 అ॥ల వెడల్పుగల మునిసిపల్ రోడ్డు.	ది.30.06.2022 నాటికి రూ. 26,47,621.88 (అక్షరాల ఇరవై ఆరు లక్షల నలభై ఏడు వేల ఆరు వందల ఇరవైఒక్క రూపాయలు మరియు పైసలు ఎనభైఎనిమిది మాత్రమే) ప్లస్ తేది.01-07-2022 నుండి వడ్డీ మరియు చెల్లించేనాటికి అయ్యే ఇతర ఖర్చులు మొ॥నవి.	27-04-2026 మ॥ 2.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు	రిజర్వు ధర రూ. 16,14,330/- ధరావత్తు రూ. 1,61,433/- బిడ్ పెంపుదల రూ. 20,000/-	భౌతిక స్వాధీనము	15-04-2026 నుండి 22-04-2026 వరకు ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే)

ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.

షెడ్యూలు-బి: 298.66 చ॥గజాల విస్తీర్ణముగల స్థలములో నిర్మించిన "శ్రీనివాస టవర్స్" నందు 1510 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని) ప్లింత్ ఏరియా గల 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.502 లేదా ఎఫ్-2కు సంబంధించిన అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 29.866 చ॥గజాలకు సమానమైన 24.96 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము మరియు లిఫ్ట్, పడమర: గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము, ఉత్తరం: గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము. పై హద్దుల మధ్య 1510 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియా కలుపుకొని).

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://www.bankofbaroda.bank/e-auction.htm మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://Baanknet.com లింకును చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని ఫోన్ : 08647-220576, మొబైల్ నెం.: 8977513909 నందు సంప్రదించగలరు.

ప్రదేశం : నరసరావుపేట, తేది : 07-04-2026

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

BUSINESS OFFER

రోజుకు 3K సంపాదించే అవకాశం! మల్టీ స్కిల్స్ కోర్సులకు సంబంధించిన ఎగ్జిబిషన్స్‌లో స్టాల్ ఫ్రాంచైజ్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. 6301573257

REAL ESTATE

GENERAL

గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & ఐనవోలు ఫ్లాట్స్ UDA అప్రూవ్డ్ ఫ్లాట్స్ & పొలములు అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మీ బలిసెట్టి. Ph: 98489 86831.

PLOT FOR SALE

GENERAL

కేవలం 10లక్షలకే 105 గ. స్థలం అమ్మబడును. తూర్పు 30అ.ల మెయిన్‌రోడ్ దగ్గర ప్రత్తిపాడు MPDO ఆఫీసు స్కూలుకు ఆనుకొని బ్యాంక్‌లోన్‌తో. 9949930241

గుంటూరు NGO Colonyలో 350 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 9014091576.

JOBS

గుమస్తాలు కావలెను. తెనాలి సుల్తానగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని మిల్లుకు ఏదైనా వ్యాపార సంస్థలో పనిచేసిన అనుభవం గల వారు సంప్రదించ ✆ 9966885858.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18 -20 K. ✆ 89776 39662 89776 39663

మొయినాబాద్, రంగారెడ్డి జిల్లాలో గల రిసార్ట్ కొరకు అనుభవము గల బ్యాచిలర్స్ గార్డెన్ సూపర్‌వైజర్స్ కావలెను. ఉచిత భోజన మరియు వసతి. జీతము నెలకు 18,000. CV వాట్సాప్: 9121289128.

గుంటూరులోని హాస్పిటల్‌నందు ఇఇజి చేయుటకు న్యూరో టెక్నీషియన్స్, ICCUలో పని చేయుటకు ఎమర్జెన్సీ డాక్టర్ & నైట్ డ్యూటీ అసిస్టెంట్స్ కావలెను. ✆ 6281506491.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

శ్రీరామ పెయింట్ షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్, బాయ్స్ మరియు ముఠావారు వెంటనే కావలెను. 3/1 అరండల్‌పేట, గుంటూరు. Ph. 9347021975.

FACULTY/ TEACHERS

Maths, PS, S.S(EM) & English Teachers Required for K.R.R.E.M High School, Chiluvuru (Duggirala) ✆ 94410 62526.

DRIVERS

14/16 టైర్ లేలాండు సిమెంట్ లారీలు నడుపుటకు అనుభవము కలిగిన డ్రైవర్లు కావలెను. మంచి జీతము/ కమీషను ఇవ్వబడును. Contact: 7075705931

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.